క్లుప్తంగా

అడ్మిషన్లకు ఆహ్వానం

మర్రిగూడ : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఓపెన్‌స్కూల్ 2024- 25 విద్యా సంవత్సరంలో పదోతరగతి, ఇంటర్మీడియట్‌లో చేరేందుకు ఆసక్తి గల వారి నుంచి సెప్టెంబర్ 10వరకు అడ్మిషన్లను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల హెచ్ఎం, కోఆర్డినేటర్ దొడ్డి బుచ్చయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనివార్య కారణాలతో విద్యను మధ్యలో ఆపేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు అసిస్టెంట్ కోఆర్డినేటర్ కృష్ణయ్య 99518 62877ను సంప్రదించాలన్నారు.

పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ ప్రతినిధులు

నల్లగొండ టౌన్ : తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ రచించిన 'మా వాటా మాకే కావాలి'అనే గ్రంథాన్ని మంగళవారం స్థానిక ఆచార్య జయశంకర్ విగ్రహం వద్ద విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు దాసోజు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పెండోటు సోములు ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీపాదకృష్ణమాచారి, రాఘవచారి, బీష్మాచారి, దీకొండ వెంకటేశ్వర్లు, కసుగుల స్వామి, హనుమంతు, భాగ్యరావు, చింతల నర్సింహ, మాలతి, సువర్ణ పాల్గొన్నారు.

పంచాయతీ రికార్డుల పరిశీలన

మునుగోడు : మునుగోడు మేజర్ గ్రామపంచాయతీలోని పలు రికార్డులను నల్లగొండ డీఎల్‌పీఓ వెంకటేశ్వర్లు మంగళవారం పరిశీలించారు. గ్రామ కార్యదర్శులు రివిజన్ రికార్డులలో ఇంటి స్థలాలు, ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన నమోదు కోసం ప్రజల నుంచి నగదు వసూలు చేసి కొంత మాత్రమే జమ చేస్తున్నారనే ఇటీవల పలువురు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో రికార్డులు పరిశీలించి తనకు నివేదిక అందించాలని కలెక్టర్ డీఎల్‌పీఓను కోరగా ఆయన గ్రామపంచాయతీ రికార్డులను, బ్యాంక్ ఖాతాలను పరిశీలించి నివేదిక సిద్ధంచేసి కలెక్టర్‌కు అందజేయనున్నట్లు డీఎల్‌పీఓ తెలిపారు. ఆయన వెంట ఎంపీఓ స్వరూపరాణి, కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

కనగల్ : మండల పరిధిలోని కనగల్ ఉన్నత, కేజీబీవీ, మోడల్‌స్కూల్, తెలకంటిగూడెం పాఠశాలల్లో మంగళవారం పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాశం నారాయణరెడ్డి హాజరై మాట్లాడారు. ఏకీకృత సర్వీస్‌రూల్స్, కేజీబీవీ, మోడల్‌స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు జావిద్, ఏమిరెడ్డి సైదిరెడ్డి, రఫత్ ఆలీ, సత్తయ్య, కోటయ్య, మురళీమోహన్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

ఈవ్ టీజింగ్ నిర్మూలనపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న షీ టీం సీఐ కరుణాకర్

తిప్పర్తి : షీటీం ఆధ్వర్యంలో మంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు సోషల్ మీడియా, ఈవ్ టీజింగ్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా షీ టీం సీఐ కరుణాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఈవ్ టీజింగ్‌కు పాల్పడరాదన్నారు. సోషల్ మీడియాను అధికంగా నమ్మరాదన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. కార్యక్రమలో ఏఎస్ఐ ఉపేందర్, స్వామి, లక్ష్మి, విజయ, నరసింహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు బూర్గు అంజన్న విజ్ఞాన కేంద్రం ప్రారంభం

కట్టంగూర్ : ఈదులూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బూర్గు అంజయ్య 21వ వర్ధంతి సందర్భంగా గ్రామంలో బుధవారం విజ్ఞాన కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు ఇందూరు సాగర్ తెలిపారు. మంగళవారం కట్టంగూర్ మండలంలోని ఈదులూరులో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐతగోని నారాయణగౌడ్, బూర్గు సత్తయ్య, జానపాటి దేవయ్య, పోలె పవన్, గద్దపాటి పాపయ్య, యాదయ్య పాల్గొన్నారు.

మారయ్య సేవలు మరువలేనివి

మర్రిగూడ : మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన కురంపల్లి మారయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఆ పార్టీ నాయకులు అన్నారు. ఆయన కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీపరంగా రూ.15వేల ఆర్థికసాయం అందజేశారు. వారి వెంట మాజీ సర్పంచ్ మాడెం శాంతమ్మవెంకటయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు కురంపల్లి జంగయ్య, పులిమామిడి నరసింహారెడ్డి, ముత్యాలు, వెంకటేష్‌గౌడ్, కృష్ణారెడ్డి, రమేష్, నరసింహ ఉన్నారు.

ఇంటింటా జ్వర సర్వే చేపట్టాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ నారాయణరెడ్డి

నల్లగొండ : జిల్లాలో ఇంటింటా శుక్రవారం నుంచి వారం రోజుల పాటు జ్వర సర్వే నిర్వహించాలని, ప్రసవాలు, చిన్నపిల్లల చికిత్సపై దృష్టి సారించాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి వైద్యఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుంచి జ్వర సర్వేపై జిల్లా వైద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శుక్రవారం నుంచి పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు సంబంధిత గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి జ్వర సర్వే చేయాలన్నారు. జ్వరంతో ఎవరైనా ఉంటే వారికి నయమయ్యే వరకు ప్రతి రోజు వివరాలు తెలుసుకోవాలని ఆదేశించారు. ఈనెల 15నుంచి ఎంపిక చేసిన దేవరకొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు పైలెట్ పద్ధతిన మోడల్ ఆస్పత్రులుగా ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. 24గంటలు గర్భిణులకు, చిన్నపిల్లలకు వైద్యం అందించడంపై దృష్టి పెట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, డీసీహెచ్ మాతృనాయక్, డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి పాల్గొన్నారు.



నల్లగొండ : వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి : కలెక్టర్

నల్లగొండ టౌన్ : యువత గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రూపొందించిన సే నోటు డ్రగ్స్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. యువత డ్రగ్స్, గంజాయి మహమ్మారి బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. తనకంటూ ఒక లక్ష్యం ఏర్పర్చుకుని దానిని సాధించడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలన్నారు. గంజాయి, డ్రగ్స్ రహిత జిల్లాగా చేయడమే తమ లక్ష్యమన్నారు. దీనికందరూ సహకరించాలని కోరారు. గంజాయికి సంబంధించిన సమాచారం ఏదైనా ఉంటే 87126 70266కు తెలియజేయాలన్నారు. యువత విద్యార్థులను చైతన్యం చేస్తున్న డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులను అభినందించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మల్లేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, కార్యదర్శి కంభంపాటి శంకర్, కుంచం కావ్య, రమావత్ లక్ష్మణ్‌నాయక్, గుడిగ వెంకటేష్, స్పందన, పావని, సంపత్, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ టౌన్ : పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

భక్తిభావంతో మానసిక ప్రశాంతత

- భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

శాలిగౌరారం : భక్తిభావంతో మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక చింతన కలుగుతుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిత్తలూరు గ్రామంలో మంగళవారం మహంకాళమ్మ అమ్మవారి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ పండుగలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల ప్రదక్షిణ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజలు సమష్టిగా గ్రామదేవతల పండుగను నిర్వహించుకోవడం, భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించుకొని మొక్కులు తీర్చుకోవడం ఐక్యతకు నిదర్శనమన్నారు.

ఎంపీ పరామర్శ..

గ్రామంలో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి పరామర్శించి ఆర్థికసాయం అందించారు. అనంతరం మండలంలోని శాలిలింగోటంలో ఇటీవల మృతిచెందిన తాడూరి బాల్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మాజీ టీపీసీసీ అధికార ప్రతినిధి సూక కిరణ్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు కందాళ సమరంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఎర్ర రణీలయాదగిరి, మాజీ ఎంపీటీసీ పాదూరి శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బొమ్మగాని రవి, ఎర్ర కృష్ణమోహన్, పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు ఎర్ర చైతన్య, శివాలయ కమిటీ చైర్మన్ బొంగు కృష్ణమూర్తి, నాయకులు బండపల్లి కొమరయ్య, వంగూరి మల్లయ్య, మద్ది మల్లేష్, చెరుకు సురేశ్, చింత ధనుంజయ్య, రమేశ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

ఏఎమ్మార్పీ కాల్వలకు నీరు విడుదల చేయాలి

నల్లగొండ టూటౌన్ : ఏఎమ్మార్పీ కాల్వలకు వెంటనే నీటిని విడుదల చేయాలని కోరుతూ నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి మంగళవారం కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం సాగునీటిని వెంటనే తక్షణమే విడుదల చేయాలని కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఏఎమ్మార్పీ కాల్వ ద్వారా నియోజకవర్గంలోని నల్లగొండ, తిప్పర్తి, కనగల్, మాడుగులపల్లి మండలాల్లో రైతాంగానికి సాగు నీరందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సాగర్ నిండి వందల టీఎంసీల నీరు వృథాగా పోతున్నా ప్రభుత్వానికి పట్టింపులేదన్నారు. నారుమళ్లు ఎండిపోతున్నా జిల్లాకు చెందిన మంత్రులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బక్క పిచ్చయ్య, కరీంపాషా, నారబోయిన భిక్షం, బొజ్జ వెంకన్న, యాదగిరి, తుమ్మల లింగస్వామి, కొండూరు సత్యనారాయణ, జమాల్‌ఖాద్రీ, దోటి శ్రీనివాస్, దేప వెంకట్‌రెడ్డి, కందుల లక్ష్మయ్య, తవిటి కృష్ణ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, నాయకులు

మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన



కేతేపల్లి: అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శివతేజ



నార్కట్‌పల్లి : మాట్లాడుతున్న శ్రవణ్‌కుమార్

కేతేపల్లి : మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కేతేపల్లి ఎస్ఐ శివతేజ అన్నారు. మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై మంగళవారం వ్యవసాయ, పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కేతేపల్లిలోని రైతువేదికలో రైతులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డ్రగ్స్, గంజాయి బారినపడితే భవిష్యత్ అంధకారమవుతుందన్నారు. గ్రామాల్లో ఎవరైనా గంజాయి సాగు చేస్తున్నట్లు రైతుల దృష్టికి వచ్చినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పిల్లలు మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏఈఓలు బాలరాజు, వీరేష్ రైతులు పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామ రైతువేదికలో వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యువత మాదకద్రవ్యాలకు ఎలా బానిసలు అవుతున్నారనే అంశంపై వీడియో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం చిట్యాల ఏఓ పగిడిమర్రి గిరిబాబు మాట్లాడుతూ రైతులు గంజాయి సాగు చేస్తే ప్రభుత్వం అందించే రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ పథకాలు అందవని వివరించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ సత్యనారాయణ, ఏఈఓలు మోషీన్, కృష్ణకుమారి, మనీషా, గ్రామస్తులు కోనేటి యాదగిరి, పల్లపు బుద్ధుడు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సాగు చేస్తే తెలియజేయాలి

నార్కట్‌పల్లి : రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలలో గంజాయి సాగుచేస్తే గుర్తించి గ్రామ విస్తరణ అధికారులు తెలియజేయాలని జిల్లా వ్యవసాయ అధికారి పి.శ్రవణ్‌కుమార్ అన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం అనంతరం సమీక్ష చేపట్టాలని కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై మండల పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గంజాయి పంట సాగు చేస్తున్న రైతులకు భవిష్యత్‌లో ప్రభుత్వ పథకాలైన రైతుబీమా, రైతు భరోసా, రుణమాఫీ వంటివి వర్తించవని తెలిపారు. సమావేశంలో ఏఎస్ఐ నర్సిరెడ్డి, నకిరేకల్ ఏడీఏ రామారావునాయక్, వీరప్ప, ఏఓ గిరిప్రసాద్, ఏఈఓలు లీయాఖాత్ అలీ, విష్ణువర్ధన్‌రెడ్డి ఉన్నారు.

పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించొద్దు



ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

కట్టంగూర్ : మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించొద్దని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పోలె సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడారు. స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పితే మధ్యాహ్న భోజన కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి నెలకొంటుందన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మాచర్ల యాదమ్మ, కంకణాల శోభారాణి, కొప్పు మంగమ్మ, వెంకటమ్మ, సునీత ఉన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

నకిరేకల్ : మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలీకాలనీ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని టీపీసీసీ నేత దైద రవీందర్ కోరారు. కాలనీలో విషజ్వరాల బారిన పడిన పలు కుటుంబాలను మంగళవారం ఆయన పరామర్శించారు. వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని పలు కుటుంబాలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.

ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే జరిమానా

చండూరు : సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను అమ్మినా, కొనుగోలు చేసినా జరిమానా విధిస్తామని మున్సిపల్ మేనేజర్ అరుణ హెచ్చరించారు. చండూరు పట్టణంలోని పలు దుకాణాల్లో మంగళవారం మున్సిపల్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న రెండు షాపులను గుర్తించి సీజ్ చేసి, జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలను ఆగస్టు 10 లోపు నిలిపివేయాలని గతంలో నోటీసులు అందించామన్నారు. ప్లాస్టిక్ నిషేధానికి దుకాణాల యజమానులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సాయి భరద్వాజ్, ఇంజనీర్ అరవింద్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీలు చేపట్టాలి

మర్రిగూడ : ఆదర్శ పాఠశాలలో 11సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులకు సైతం బదిలీలు చేపట్టాలని యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం స్థానిక ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులతో కలిసి నిరసన వ్యక్తం చేసి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభిలాష్, ఆంజనేయులు, విజయలక్ష్మి, సతీష్‌రాజ్, ప్రియదర్శిని, వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, శ్రీను, మీనాకుమారి నస్రీన్ పాల్గొన్నారు.

చెరువులు, కుంటలు నింపాలి

నల్లగొండటౌన్ : జిల్లాలోని చెరువులు, కుంటలను నింపాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వానాకాలం సీజన్ ముగుస్తున్నప్పటికీ నేటికి రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాల్లో వేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. సమావేశంలో కుడుతాల భూపాల్, సైదులు, జిల్లా అంజయ్య, వెంకన్న, రవీందర్, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలతోనే దేశానికి స్వాతంత్ర్యం



నల్లగొండ టూటౌన్ : బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ యువ మోర్చా నాయకులు

నల్లగొండ టూటౌన్ : ఎంతో మంది మహనీయుల త్యాగాలతో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. హర్‌ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకునేందుకు హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు జిల్లా వ్యాప్తంగా ప్రజలందరూ తమ ఇళ్లపై జాతీయ జెండా ఎగురవేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్, పిల్లి రామరాజుయాదవ్, పోతెపాక సాంబయ్య, వంగూరి రాఖీ, రేవల్లి కిరణ్, ఏరుకొండ హరి, పోతెపాక లింగస్వామి, కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి, పి.శ్రీనివాస్, లోహిత్‌రెడ్డి, గడ్డం మహేష్, దుబ్బాక సాయి, తదితరులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా జెండా కార్యక్రమం..

ప్రధాని నరేంద్రమోదీ హర్ ఘర్ తిరంగా జెండా కార్యక్రమ పిలుపు మేరకు మున్సిపాలిటీలోని పదో వార్డులో బీజేపీ సీనియర్ నాయకుడు చికిలంమెట్ల అశోక్ తన ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేశారు. అదే విధంగా వెలిమినేడు గ్రామంలో బీజేపీ జిల్లా నాయకుడు అంశల అనిల్‌కుమార్ తన ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పల్లె లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాల పంపిణీ

నల్లగొండ టూటౌన్ : దేశాభివృద్ధిలో యువతదే కీలక పాత్ర అని, యువత దేశభక్తిని పెంపొందించుకుని దేశ సమగ్రత కోసం పాటుపడాలని యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు రావుల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని వన్‌టౌన్ పరిధిలో విద్యార్థులకు జాతీయ జెండాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వన్‌టౌన్ ఎస్ఐ శంకర్, ఉపేందర్, మామిళ్ల రాజిరెడ్డి, సిరిగిరి సురేష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నాగార్జున, అవినాష్, భార్గవ్ పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా యాత్ర

చండూరు(గట్టుప్పల్) : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ యువ మోర్చా ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు గట్టుప్పల్ మండల కేంద్రంలో అమర వీరులకు జోహార్లు తెలుపుతూ హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో యువ మోర్చా మండల అధ్యక్షుడు రావుల ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



చండూరు : హర్ ఘర్ తిరంగా యాత్రలో పాల్గొన్న యువమోర్చా నాయకులు

చండూరు : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో చండూరులో విద్యార్థులతో కలిసి హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్, దోటి శివకుమార్, కోమటి వీరేశం, సముద్రాల వెంకన్న, బూతురాజు శ్రీహరి, నరేందర్‌రెడ్డి, శ్రీధర్, సింగిల్ విండో డైరెక్టర్ ఆంజనేయులు, శివకుమార్ పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాలు శుద్ధి

చిట్యాల : పట్టణంలో బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మహనీయులు డాక్టర్ బీఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్, మహాత్మాపూలే విగ్రహాలను మంగళవారం శుద్ధి చేశారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు కోరబోయిన లింగస్వామి, బీజేపీ మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహ, జిల్లా నాయకులు చికిలంమెట్ల అశోక్ పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

నల్లగొండ టౌన్ : విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, జిల్లాను డ్రగ్స్ లేని జిల్లాగా మార్చడానికి కృషి చేయాలని టూటౌన్ ఎస్ఐ నాగరాజు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని మెడికల్ కళాశాలలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో 'గంజాయి, డ్రగ్స్ నిర్మూలన-మహిళల రక్షణ' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు, యువత మంచి మార్గంలో పయనించాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో యువత గంజాయి, డ్రగ్స్ మహమ్మారి బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్పీ గంజాయి, డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా మిషన్ పరివర్తన్ పేరుతో కార్యక్రమం నిర్వహించారన్నారు. భవిష్యత్‌లో కాబోయే డాక్టర్లు కాబట్టి డ్రగ్స్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారం నరేష్, కంభంపాటి శంకర్, కుంచం కావ్య, పావని, స్పందన, మెడికల్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టూటౌన్ ఎస్ఐ నాగరాజు

'ఉపాధిహామీ' ఎత్తివేసేందుకు కేంద్రం కుట్ర



సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహ

మునుగోడు : ఉపాధిహామీ పథకాన్ని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొల్లూరి నర్సింహ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓ పక్కన కూలీల పనిదినాలు ఏడాదిలో 200రోజులు చేయాలని కోరుతుంటే దానిని తగ్గించేందుకు బడ్జెట్‌లో కేవలం రూ.70వేల కోట్ల నిధులు మాత్రమే కేటాయించడం విచారకరమన్నారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి చాపల శ్రీను, సంఘం మండల కార్యదర్శి కాయితం వెంకన్న, సంజీవ, కోరే సత్తయ్య, నల్లపు పెంటయ్య, సైదయ్య, జానీ, రేవెల్లి అంజయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మొక్కజొన్న సాగులో అవగాహన

చిట్యాల: మొక్కజొన్న, చిరుధాన్యల పంటల సాగులోని మెళకువలపై ఉరుమడ్ల గ్రామంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. పంటల అధిక దిగుబడికి తీసుకోవాల్సిన యజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు చెరుకు సైదులు, పట్ల జనార్దన్, బొడ్డు శ్రీను, జన్నపాల శ్రీను, యాదయ్య పాల్గొన్నారు.

రైతులకు అవగాహన సదస్సు

మర్రిగూడ : మండల కేంద్రంలోని రైతువేదికలో ప్రతి మంగళవారం నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులు సాగు చేస్తున్న పంటల తెగుళ్ల నివారణ చర్యలపై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు మొక్కజొన్న, చిరుధాన్యాల పంటల యాజమాన్య పద్ధతులపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో ఏఓ హేమలత, ఏఈఓలు విజయ్‌కుమార్, సుజాత, పావని, ప్రియాంక, శ్రీలత, ధరణి, రైతులు ఉన్నారు.

శాస్త్రీయ విద్యకోసం పోరాటం చేయాలి

నల్లగొండ రూరల్ : శాస్త్రీయ విద్యా విధానం కోసం విద్యార్థులు పోరాటం నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మురళికృష్ణ అన్నారు. సంఘం 89వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక మహిళా డిగ్రీ కాలేజీ వద్ద సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. శాంతి, అభ్యుదయం, శాస్త్రీయ సోషలిజం లక్ష్యంతో 1936, ఆగస్టు 12న లక్నో నగరంలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందన్నారు. విద్యా రంగ సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. విద్యను కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ చేసి పేదలకు విద్యను అందకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేసాయన్నారు. అన్ని ప్రభుత్వ కళాశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వినోద్, జ్ఞానేశ్వర్, అనిల్, శృతి, శైలజ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించాలి

నల్లగొండ : జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ పార్టీ శ్రేణులకు మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఆయా మండల కేంద్రాలలో పార్టీ అధ్యక్షులు జాతీయ జెండా ఎగురవేయాలని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది.. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పరిపాలన కొనసాగుతుందన్నారు.

గొర్రెల మందపై వీధి కుక్కల దాడి

- ఐదు గొర్రెలు మృతి

శాలిగౌరారం : గొర్రెల మందపై వీధి కుక్కలు దాడి చేయడంతో ఐదు గొర్రెలు మృతి చెందాయి. ఈ ఘటన శాలిగౌరారం మండలంలోని ఇటుకులపహడ్ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి జరిగింది. ఇటుకులపహడ్ గ్రామానికి చెందిన గోర్ల సైదులు వృత్తిరీత్యా గొర్రెలను పెంచుతూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం రాత్రి ఇంటిపక్కన ఉన్న గొర్రెల దొడ్డిలో గొర్రెలను తోలాడు. అర్ధరాత్రి సమయంలో వీధి కుక్కలు దొడ్డిలోకి ప్రవేశించి గొర్రెలపై దాడి చేశాయి. మంగళవారం ఉదయం దొడ్డిలోకి సైదులు వెళ్లి చూడగా ఐదు గొర్రెలు మృతి చెంది ఉన్నాయి. మృతి చెందిన గొర్రెల విలువ రూ.50 వేలకు పైగా ఉంటుందని బాధితుడు తెలిపాడు.

పీడీ శేఖర్‌రెడ్డికి సన్మానం



పీడీకి సన్మానం చేస్తున్న మాజీ సర్పంచ్‌లు

కనగల్ : మండలంలోని జి యడవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పాపాట్లబావి గ్రామానికి చెందిన ఎర్రబెల్లి శేఖర్‌రెడ్డి ఇటీవల నల్లగొండ డీఆర్‌డీఓ పీడీగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు మంగళవారం ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గోలి నర్సిరెడ్డి, దేప నరేందర్‌రెడ్డి, నర్సింగ్ కృష్ణయ్యగౌడ్, బొగరి రాంబాబు, సుంకిరెడ్డి రమణారెడ్డి ఉన్నారు.

వర్షాలు కురవాలని కప్పకాముడు



కప్పకాముడు ఆడుతున్న మహిళలు

మునుగోడు: వరుణ దేవుడు దయతలిచి వర్షాలు కురిపించాలని కోరుతూ చల్మెడలో మహిళలు మంగళవారం కప్పకాముడు ఆడారు. కప్పని రోకలి బండకు కట్టి ఇంటింటికీ తిరిగి దానిపై నీళ్లు పోస్తూ పాటలు పాడుతూ గ్రామంలోని వీధుల్లో ఊరేగించారు. అనంతరం ఆలయం వద్ద పాశం వండారు.

విరాళాల సేకరణ

చిట్యాల: కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరద బాధితులను సహాయార్థం మంగళవారం చిట్యాలలో సీపీఎం నాయకులు విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, అర్రూరి శ్రీను, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.